నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
సోమవారం మార్చి 04, 2024 www.navatelangana.com

సీఎం,మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

మెగా డీఎస్సీ విడుదల చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు ఆదివారం ఎన్జీ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇరుగు మధు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇరుగు మధు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నో సంవత్సరాల అనంతరం ఉద్యోగాల భర్తీ కోసం ఎదురుచూస్తూన్నా నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాగి విద్యాసాగర్, మాదగోని కృష్ణగౌడ్, తక్కెళ్ళ వంశీకృష్ణ,కత్తుల వెంకట్, మైలపాక నాగరాజు, దుర్గప్రసాద్, దాసరి పవన్, పరమేష్, శ్రవణ్, మహేష్, చిత్రం యుగంధర్ పాల్గొన్నారు.



ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-చండూర్

ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని మదర్ ఫౌండేషన్ చైర్మెన్ బొజ్జ సంధ్యరెడ్డి అన్నారు.ఆదివారం మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.మహిళలు తన బ్లౌజులు తను కుట్టుకోవాలని భర్తకు తోడుగా వాళ్ల కుటుంబానికి తోడుగా వుండాలని సూచించారు.ప్రతి గ్రామంలో 30 నుండి 40 మంది మహిళలు ఉన్నట్లైతే అక్కడికే వచ్చి శిక్షణ ఇస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.



టెండర్ వేశారు.. కేటాయింపు మరిచారు..

- ఆరేండ్లుగా టెండర్‌దారుల నిరీక్షణ
- పగిడి సొమ్ము కట్టించుకోని మున్సిపల్ అధికారులు
- కోర్టు కేసుతో... కొనసాగుతున్న పాత లీజుదారులు
- ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ మాయాజాలం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడిఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు హయాంలో ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మించగా అప్పట్లో షాపులు దక్కించుకున్న లీజు దారులు ఇప్పటివరకు వారే కొనసాగుతున్నారు.తక్కువ ధరకు షాపులు దక్కించుకొని లక్షల రూపాయలు అడ్వాన్సులు తీసుకొని వేలాది రూపాయలకు సబ్ లీజుకు ఇస్తూ అక్రమంగా ఆర్జిస్తున్నారు.దీంతో మిర్యాలగూడ మున్సిపాలిటీ ప్రతి ఏడాది కోట్లలో ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. ప్రస్తుతం మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డు వెంట అభివృద్ధి చెందుతుండడంతో ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ పట్టణానికి నడి బొడ్డుగా మారింది. దీనికి కాంప్లెక్స్‌కు అదే స్థాయిలో డిమాండ్ పెరిగింది. అప్పట్లో రూ.3వేలకు అద్దె రూపంలో లీజు తీసుకున్న లీజు దారులు లక్షలు అడ్వాన్స్‌లు తీసుకోని 30 వేలకు తగ్గకుండా కిరాయిలకు ఇచ్చి అందిన కాడికి దండుకుంటున్నారు. కనీసం మున్సిపాలిటికి చెల్లించాల్సిన నామమాత్రపు అద్దెలు కూడా చెల్లించలేదు. ఇందులో ప్రధానంగా ఆయా పార్టీల అనుచరులు ఉండడంతో కిరాయిలు వసూలు చేయడంతో అధికారులకు తలకు మించిన భారంగా మారింది. కాంప్లెక్స్ పేరిట అక్రమ దందా సాగిస్తున్న విషయాలపై అప్పట్లో అనేక పత్రికల్లో వార్తా కథనాలు వచ్చాయి. దానికి స్పందించిన అధికారులు కాంప్లెక్స్‌లోని షాపులకు రీ టెండర్ పిలిచారు.

66 షాపులకు టెండర్..

రీ టెండర్ పిలిచిన అధికారులు జూన్ 2, 2018న బహిరంగ వేలం ప్రకటన చేశారు. కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న 66 షాపులకు టెండర్ పిలిచారు. ప్రధాన రోడ్డు వెంట ఉన్న షాపులకు బి-కేటగిరిగా నిర్ణయించారు. లోపల ఉన్న షాపులకు ఏ కేటగిరిగా నిర్ణయించారు. ఇందులో ఏకేటగిరిగా 3,4,5,7,8, 9,10,12, 13,14,15,16,17,18,19, 20,21,22,.23 24,26, 27,.28,31,32,33,35,36,37,39,40,41,42,49,50,51,53, 54,55,60,62,.67,69,74,75,76,77,78,79.,80,81,.86,89,90 మొత్తం 54 షాపులు ఉండగా ఒక్కో షాపుకు రూ.6వేలు అద్దె, పగిడి కింద రూ.319,022 నిర్ణయించారు. బి-కేటగిరి కింద 45.47,56,57,58,59,71.72.73.83.84, 85 మొత్తం 12 షాపులు ఉన్నాయి. దీనికి రూ.8వేలు అద్దె రూ.3,99.617 పగిడి నిర్ణయించారు. ఈ షాపులకుగాను జూన్ 14, 2018న బహిరంగ వేలం నిర్వహించారు.

కోర్టు కేసుతో.. కొనసాగుతున్న పాత లీజుదారులే

మున్సిపల్ కాంప్లెక్స్ కట్టిన సమయంలో షాపులు దక్కించుకున్న లీజు దారులు ఇప్పటివరకు కొనసాగుతూనే ఉన్నారు. 2018న బహిరంగ వేలం ప్రకటన చేసి టెండర్ పిలిచారు. టెండర్‌లో పాల్గొన్న వారు రూ.25వేల చొప్పున మున్సిపాలిటీకి డీడీలు చెల్లించి వేలం పాటలో పాల్గొని షాపులను దక్కించుకున్నారు. పగిడి ధనం చెల్లించేందుకు ఆరేండ్లుగా మున్సిపల్ అధికారుల చుట్టు తిరుగుతున్నా ఆ సొమ్మును తీసుకునేందుకు అధికారులు ముందుకు రావడం లేదు. పగిడి సొమ్ము స్వీకరించకపోవడంతో షాపులు తమకు రాకుండాపోయాయి. షాపుల్లో ఉన్న కొందరు సబ్ లీజ్‌దారులు తమను ఖాళీ చేయించవద్దని కోర్టుకు వెళ్లడంతో టెండర్ పిలిచారు.వేలం పాటలో తమకు షాపులు తమకు వచ్చాయని వెంటనే కేటాయించాలని టెండర్‌దారులు సైతం కోర్టుకు వెళ్లారు.దీంతో ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుంది.ఈ నేపథ్యంలో పాత లీజుదారులే సబ్ లీజులకు ఇచ్చుకుంటూ షాపింగ్‌కాంప్లెక్స్‌లో దందా సాగిస్తున్నారు.పైగా టెండర్‌లో పాల్గొన్న వారిని బెదిరించడంతోపాటు అక్రమ కేసులు బనాయిస్తున్నారు.



నేడు కలెక్టర్‌కు ఫిర్యాదు..

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్‌టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాదాలు దక్కించుకున్న టెండర్‌దారులు దుకాణాలను కేటాయించాలని ఈనెల కన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నారు.2018లో టెండర్‌లో పాల్గొని షాపులను దక్కించుకోగా షాపులను కేటాయించకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని టెండర్ దారులు ఆరోపిస్తున్నారు. పగిడి ధనం తీసుకోకుండా ఆరేండ్లుగా తిప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పగిడి ధనం తీసుకోని తమకు దక్కిన షాపులను తక్షణమే కేటాయించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

కోర్టు పరిధిలో ఉంది

మహమ్మద్ యూసుఫ్ (మున్సిపల్ కమిషనర్)



మున్సిపల్ ఎన్‌టీఆర్ కాంప్లెక్స్ ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. ఇటీవలే నేను మిర్యాలగూడకు బదిలీపై వచ్చా. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న సబ్‌లీజ్ దారులు కోర్టుకు వెళ్లడం వల్ల ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుంది. కేసు త్వరితగతిన పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం.

వెంటనే షాపులను కేటాయించాలి

పందిరి అజయ్



2018లో టెండర్ ద్వారా మున్సిపల్ కాంప్లెక్స్‌లో షాపులను దక్కించుకున్నాము. టెండర్‌లో పాల్గొని వేలం పాటలో 28 వ షాపును దక్కించుకున్నాము. డిపాజిట్ రూపంలో డీడీలు తీసుకున్నారే తప్పా పగి డిధనం తీసుకోలేదు. వెంటనే కేటాయించి న్యాయం చేయాలి. కోర్టు కేసును వెంటనే పరిష్కరించాలి.

షాపులు కేటాయించి న్యాయం చేయాలి:ఎస్‌కే.ఖాదర్



మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఎన్నో ఏండ్లుగా సెల్‌ఫోన్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాం.2018లో టెండర్‌లో పాల్గొని షాపు నెం.22ను దక్కించుకున్నాం. షాప్ అలాట్ కాకపోవడంతో వేలాది రూపాయల కిరాయి కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మాకు కేటాయించిన షాపులను వెంటనే అలాట్ చేసి న్యాయం చేయాలి.

పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతోనే ఎండిపోయిన పంటలు

- రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతోనే పంటలు ఎండిపోయిన రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం విమర్శించారు. మండలంలోని ఆరేగూడెంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎండిపోయిన వరిపంటలను నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కనే పిలాయిపల్లి ఉన్నా చుక్క నీరు లేక భూగర్భజలాలు అడుగంటి వేసవి కాలం రాకముందే పంట పొలాలు ఎండిపోవడం దారుణమన్నారు.ఓ వైపు పంటలకు రోగాలు వచ్చి పెట్టుబడులు మోయలేని భారంగా రైతులకు మారిందని , మరోవైపు నీరు లేక ఎండిపోయిన వరిని పశువుల మేతకు అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో లడే రాములు, అవిశెట్టి శంకరయ్య, సపిడి ఆంజనేయులు, నరేష్,లక్ష్మమ్మ, మెంటె కిష్టమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆవుల అయిలయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల అయిలయ్య యాదవ్‌ను ఆదివారం మండలంలోని సుంకనపల్లి గ్రామంలో ఆయన ఇంటి వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు అరూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మాదిగల సంక్షేమసంఘం మండల ఇన్‌చార్జిగా భిక్షం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ మాదిగల సంక్షేమసంఘం చిట్యాల మండల ఇన్‌చార్జిగా చిట్యాల పట్టణకేంద్రానికి చెందిన జిట్ట భిక్షంమాదిగను నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల సమగ్ర ప్రయోజనాల కోసం సమయాన్ని కేటాయించి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మినీస్టేడియంలో కృష్ణవేణి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించడానికి వార్తలు, వార్తాపత్రికలు చదవడం ద్వారా జ్ఞానవంతుల వుతారన్నారు.మార్కులు విద్యార్థుల సామర్థ్యానికి గీటురాయి కాదని, క్రమశిక్షణ వారి భవిష్యత్తుకు బాసటగా నిలుస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్న నర్సిరెడ్డి, యశ్వంత్ రెడ్డి లను అభినందించారు.పాఠశాల డైరెక్టర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో త్వరలో డిజిటల్ క్లాస్ రూములు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, ఎంఈఓ మేకనాగయ్య, పాఠశాల డైరెక్టర్ వి.నర్సిరెడ్డి, కరస్పాండెంట్ వి.యశ్వంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జోత్స్న, కౌన్సిలర్లు గాజుల సుకన్య, గడ్డంస్వామి, కొండశ్రీను, నాయకులు రాఘవరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వీరార్జున్‌రెడ్డి, వలిశెట్టి స్వప్న పాల్గొన్నారు.



ఎండి.సాథిక్‌అలీకి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎక్సైజ్ సీఐ ఎండి సాధిక్ అలీ సంస్మరణ సభ ఆదివారం నకిరేకల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి రియాజ్ ఖాన్, యూసుఫ్, పాండు, రాజశేఖర్, నాగరాజ్, మహేష్, సతీష్ పాల్గొన్నారు.



మజీద్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన మసీద్‌ను ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ సోదరులు ,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గుడి ద్వితీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని నైబాయి గ్రామంలో హనుమాన్ గుడి ద్వితీయ వార్షికోత్సవ భాగంగా ఆదివారం అఖండ దీపారాధన చందన అభిషేకం, నవగ్రహాల అభిషేకాలు, లక్ష్మీ గణపతి, హనుమాన్ యజ్ఞం, దీక్ష కంకణం గ్రామ ప్రజల సమక్షంలో అర్చకులు జానకిరామ శర్మ పూజలు నిర్వహించినారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గుడిచైర్మెన్ సోమయుగంధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఫైళ్ల నర్సిరెడ్డి, సోమ వెంకట్‌రెడ్డి, ఫైళ్ల జనార్ధన్‌రెడ్డి, ఫైళ్ల సత్తిరెడ్డి, ఫైళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కందకట్ల నర్సిరెడ్డి, పాశం వెంకట్‌రెడ్డి, సోమ నర్సిరెడ్డి,సోమ సైదిరెడ్డి, సోమ భగవంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు



6న పార్లమెంటరీ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్

ఈనెల ఆరవ తేదీన జిల్లా కేంద్రంలోని ఐటి టవర్ ఎదురుగా జేఎస్ఎం గార్డెన్‌లో నిర్వహించే నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గ సదస్సు కు ఏడు నియోజకవర్గాల వికలాంగులు హాజరై విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బుధవారం ఉదయం 11 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిలుముల జలంధర్, జిల్లా ఉపాధ్యక్షులు వీరబోయిన సైదులుయాదవ్, జిల్లా భాస్కర్, చిట్యాల మండల అధ్యక్షులు చిరబోయిన యాదయ్యయాదవ్, మాడుగుల పల్లి మండల నాయకులు పెరమల రవి, నల్గొండ మండల నాయకులు ఏసన్న గాండ్ల విజయ్కుమార్, పి. లింగయ్య నగేష్, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



పోలియోచుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పల్స్‌పోలియో కేంద్రాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.ఐదేండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ, జడల పూలమ్మ చిన్న మల్లయ్య, జిట్టా పద్మ బొందయ్య,స్థానిక వైద్యాధికారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నకిరేకల్: పోలియో మహమ్మారి నుండి చిన్నారులను కాపాడుకునేందుకు ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో చుక్కల నివారణ కార్యక్రమం చేపట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.పట్టణంలోని రామాలయం వీధిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో చుక్కలు తప్పనిసరి అని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య తో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వైద్యాధికారి జి రామకృష్ణ మాట్లాడుతూ నార్కట్ పల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో 19 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు 2933 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర పరిశీలకులు సైదులు, ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, సిహెచ్ఓ బడుగు శ్రీరాములు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.
అదేవిధంగా మండలంలోని అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో. పోలియో చుక్కల కార్యక్రమాన్ని 10 కేంద్రాల్లో ఏర్పాటు చేశారు 1209 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు వైద్యాధికారి ఆదిత్య పేర్కొన్నారు.నార్కట్‌పల్లి 2933 చిన్నారులకుగాను 2747 మందికి పోలియోచుక్కలు వేశారు.అదేవిధంగా అక్కెనపల్లిలో 1209 మందిచిన్నారులకు గాను 1190 మందికి పోలియోచుక్కలు వేశారు.



నకిరేకల్‌లో..



నార్కట్‌పల్లిలో...

దేవరకొండ :5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోల్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో కృష్ణకుమారి. లైన్స్ క్లబ్ సభ్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, భాస్కర్ రెడ్డి, పంతులాల్ నాయక్, తాళ్ల సురేష్, కిషన్ లాల్, శ్రీనివాస్ గౌడ్, డాన్స్ మాస్టర్ క్రాంతి, డైరెక్టర్ వాసు, రాక్ స్టార్ రమేష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, కరాట మాస్టర్ శ్రీను, వేముల రాజు, ఖాజా ,హరి, రాకేష్, కళ్యాణ్, జగన్,మెడికల్ సిబంద్ది సునిత,వినోద, సులోచన, దినేష్,శివ,కిట్టు,అర్జున్, ఆకాశ్ క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు. విలేజ్ డెవలప్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో5 సంవత్సరాలు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వాటర్ బాటిల్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ ఖాదర్, అంగన్వాడి ఉపాధ్యాయులు ఎస్. ధనమ్మ, వి. సుశీల, వి డిఎస్ కోఆర్డినేటర్ లావుడి భాష, సరస్వతి ,మోత్యా, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి:సమాజంలో పోలియో వ్యాధిని పారదోలెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేతపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ అన్నారు. ఆదివారము స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యం పి పి పెరుమాళ్ళ శేఖర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన,సిహెచ్ ఒ సుందర్,ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్ రెడ్డి,ఆరోగ్య కార్యకర్త జానకి,స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకట నర్సయ్య, ఆశ కార్యకర్తలు ఆదిలక్ష్మి, విజయ రాణి, చంద్రకళ పాల్గొన్నారు.

చండూరు:నిండు జీవితానికి రెండు చుక్కలు అని చండూర్ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. ఆదివారం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఆదివారం అందుబాటులో లేనివారు సోమవారం,మంగళ వారాల్లో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అవ్వారు గీత శ్రీనివాస్, ఎంపీటీసీ గోరిగే సత్తయ్య ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్,మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే.. 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో చిన్నారులకు పోలియో వేసి ప్రారంభించారు. మండలంలో 92 శాతం నమోదైనట్లు వైద్యాధికారి రాజు తెలిపారు. ఆదివారం అందుబాటులో లేనివారు సోమవారం, మంగళ వారాల్లో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, వెంకటేశం, కొండేటి యాదయ్య, ఈ ఎస్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.



చింతపల్లిలో...

చింతపల్లి:నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియోపై విజయం సాధించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీపీ కొండూరు భవానీ పవన్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో మరియు గొడుకొండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల వైద్యాధికారులు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కొండూరు భవాని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్, సిమర్ల శ్రీను యాదవ్, డాక్టర్లు శ్రీదేవి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎం లండన్‌లో మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుంటి జానకి రామయ్య(72) శనివారం రాత్రి లండన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఇటీవల కాలంలోనే లండన్‌లో ఉంటున్న తన కుమారుడు వద్దకు భార్యతో కలిసి వెళ్లారు. శనివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. జానకి రామయ్య రిటైర్డ్ లెక్చరర్ వాడపల్లి రమేష్ కు వియ్యంకుడు. జానకిరామయ్య మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ఫోన్‌లో కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం ప్రకటించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | మార్చి 04. 2024 | www.navatelangana.com

ప్రభుత్వ భూమిని కాపాడాలి

నవతెలుగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి గ్రామరెవెన్యూ పరిధిలోని 55 సర్వేనెంబర్‌లోని 12 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం చేయాలని చూస్తున్నారని, అన్యాక్రాంతం కాకుండా చూ డాలని కాంగ్రెస్ నాయకులు సింగపు శ్రీను కోరారు.ఈవిషయమై ఆయన ఆదివారం మాట్లాడుతూ కామాక్షి సిమెంట్ ఎదురుగా 12 ఎకరాల పోరంబోకు భూమి 55 సర్వే నెంబర్‌లో ఉన్నదన్నారు.దానివిలువ సుమారు 20 కోట్లు ఉంటుందన్నారు.ఈఆస్తిని బీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ప్రజాప్రతినిది బినామీ పేర్లతో ఆక్రమణకు గురిచేయాలని చూస్తున్నాడని ఆరోపించారు.ఈవిషయాన్ని మన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పేదలకు సంబంధించిన రూ. కోట్ల విలువైన భూమిని కాపాడాలి అధికారులను కోరారు.



బీసీ ఫెడరేషన్ కులాల సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా నవీన్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎల్సోజు నవీన్ కుమార్ ను బీసీ ఫెడరేషన్ కులాల సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎల్సోజు నవీన్ కుమార్ ఆదివారం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం, బీసీ సంక్షేమం కోసం నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని సాధ్యమైనంత వరకు బీసీలకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.తనను జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్, కోశాధికారి పసుపులేటి కరుణాకర్, నాయకులకు, జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



నీటిఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని ప్రజల తాగునీటి కష్టాలను యుద్ధప్రాతిపదికన తీర్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపించి నందున గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ప్రత్యామ్నాయంగా, ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నిరందించాలని కోరారు.మండలంలో ఏ ఒక్క గ్రామానికి కూడా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, నాణ్యతాలోపంతో పైపులు పగులుతున్నాయన్నారు.ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లు,బావుల్లో నీళ్లు లేవన్నారు.అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా జయ సృష్టి వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ పాఠశాలలో జయసృష్టి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సలీమ్ షరీఫ్ హాజరైమాట్లాడారు.విద్యార్థులు జయసృష్టి లాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన వారికి శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత, అంతర్గతంగా వున్న నైపుణ్యాలు బయటికి ప్రదర్శిస్తారని, జాతీయ సంస్థలలో జయ విద్యార్థుల ప్రవేశం పొందడం పట్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.విద్యార్థులు ఈ ప్రదర్శనలో 450 నమూనాలు ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతిని తెలియపరుస్తూ బోనాలు, పోతురాజు వేషం, బతుకమ్మ, చంద్రయాన్, పీరియాడిక్ టేబుల్ 3డీ నమూనా, బయాలజీ వర్కింగ్ మోడల్స్, సౌరశక్తితో పని చేసే ప్రాజెక్టులు, రసాయనశాస్త్రం ప్రయోగాలు , మెడికల్ క్యాంపు తల్లిదండ్రులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి. డెవిల్ హౌజ్, స్పేస్ రూమ్ ఆశ్చర్యచకితులను చేసింది.జయ సృష్టి ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా కొత్తకొత్త ఆలోచనలకు రూపం కల్పిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలపై యువత పోరాటం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అవినీతి,అక్రమాలపై యువత పోరాటం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ నాయకులు బొమ్మగానిశ్రీనివాస్ కోరారు.జిల్లాకేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఆదివారం ఏఐవైఎఫ్-2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నీలా శ్రీనివాస్,అఖిల భారత యువజన సమైక్య పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, కార్యదర్శి ఎడవెల్లి శ్రీకాంత్, కోశాధికారి తాళ్ల సైదులు, సురేష్ పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని నారాయణగూడెం, అనంతారం కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జెల సైదిరెడ్డిలు ఆదివారం ఎస్సై పెరిక రవీందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందచేసి శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ-చింతలపాలెం

ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రక్షించుకుందామనీ తెలంగాణ రాష్ట్ర భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వుస్తేల సృజన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉత్సవాలు మార్చి ఒకటి నుండి 10 వరకు పండగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.భారత మహిళలమైన మనం లౌకికవాదా, ద్వేషపూరితమైన, ఆధిపత్యవాద రాజకీయాలను వ్యతిరేకిద్దామనీ అన్నారు. మహిళల హక్కుల కొరకు, రక్షణ కొరకు, సాధికారత కొరకు, మహిళా బిల్లు కొరకు, మహిళల స్వేచ్ఛ కోసం పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, మండల కార్యదర్శి బోరేడ్డి హైమావతి, సహాయ కార్యదర్శి సారెడ్డి చంద్రకళ, కమిటీ సభ్యులు ఎస్కే జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల చరిత్ర మరువలేనిది

నవతెలంగాణ-మునగాల

మునగాల పరగణాలో కమ్యూనిస్టుల చరిత్ర మరువలేనిదని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం వాసవీ భవన్‌లో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన పార్టీ సానుభూతిపరురాలు లకుమారపు రత్నమాల సంస్మరణసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి జమీందారీ జాగీర్దారుల అరాచకపాలనకు వ్యతిరేకంగా లకుమారపు రత్నమాల కుటుంబం ప్రత్యేకంగా పరోక్షంగా పోరాడిందన్నారు.రత్నమాల మామ లకుమారపు రామయ్య రైతులు, వ్యవసాయకూలీల పక్షాన వారి హక్కుల కోసం ఉద్యమించారని చెప్పారు.పార్టీకి అంకితమై పనిచేశారని కొనియాడారు.వారి జీవితం ఆదర్శనీయమన్నారు. మునగాల పరగణా కమ్యూనిస్టులు బ్రిటీష్ పాలన కింద అనేక నిర్బంధాలు అనుభవించారని గుర్తు చేశారు.కార్యకర్తలు చిత్రహింసలు గురయ్యారని చెప్పారు.నాయకులు కేసులు, జైళ్ల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.పరగణాలో గ్రామ గ్రామాన కమ్యూనిస్టులు నిజాం నవాబుకు, జమిందారు, జాగీర్దారు పాలనకు వ్యతిరే కంగా రైతుకూలీలను సమీకరించి పోరాడారని గుర్తు చేశారు.వీరోచిత రైతాంగ సాయుధ పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహించిందన్నారు.ఈ పోరాటాల్లో అనేక మంది తుపాకీ తూటాలకు బలైయి ఉరి కంబాలెక్కారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక్క మునగాల పరగణాలోనే 33 మంది అమరులయ్యారని గుర్తుచేశారు.ఇలాంటి ప్రజా ఉద్యమ పోరాటాల చరిత్రలో లకుమారపు రత్నమాల కుటుంబం కూడా పాలు పంచుకుందన్నారు.రత్నమాల భర్త లకుమారపు వరప్రసాద్ ఆర్యవైశ్య సంఘం పెద్దలుగా వుంటూ అనేక సామాజిక స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా పలు సేవా కార్య క్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు.ఆయన పార్టీకి అండదండలిస్తున్నారని చెప్పారు.రత్నమాల మృతి పార్టీ ,ప్రజాసంఘాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.అంతకు ముందు రత్నమాల చిత్రపటానికి పలు పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు ,బంధువులు, కుటుంబసభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సంస్మరణసభలో పార్టీ నాయకులు గడ్డం వినోద్,దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బోనాల మంగయ్య,సుంకర పిచ్చయ్య,బోళ్ళకృష్ణారెడ్డి,బుర్రి శ్రీరాములు,ఆరె రామకృష్ణారెడ్డి, మృతురాలి భర్త కుమారుడు లకుమారపు వర ప్రసాద్,లకుమారపు నాగరాజు పాల్గొన్నారు.



1969 ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రత్యేక తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న 1969 ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు కోరారు.ఆదివారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ బిల్డింగ్‌లో జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలన్నింటిలోకి కీలకమైనది 1969 తెలంగాణ ఉద్యమమే అని అన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం 2014 లో జరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించలేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారులు ఆదుకుంటామని తెలియజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 250 గజాల స్థలంతో పాటు పెన్షన్ సౌకర్యం, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను సంప్రదించగా సానుకూలంగా స్పందించి క్యాబినెట్‌లో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేను పెద్దయ్య, కోశాధికారి నరేంద్రని విద్యాసాగర్ రావు, సీతారాం రెడ్డి, బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, కొత్తూరు వెంకటేశ్వర్లు, కొత్త గురవయ్య, నరసింహారావు, పోతుగంటి సత్యనారాయణ, ముత్తినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మూడు నెలల్లోనే నాలుగు గ్యారంటీలు అమలు చేసిన ఘనత సీఎందే



నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సెప్టెంబర్ 17న సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు.తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.గతంలో ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే నాలుగు గ్యారంటీ లను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ తో పాటు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ పథకాన్ని అమలు చేసి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా గుర్తింపు పొందారన్నారు. ఈనెల 11న ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. చెప్పింది చేయడం,.. చేసేదే చెప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు.ఒక నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. మన తుంగతుర్తి పేద నియోజకవర్గం కాబట్టి ఇంకా ఎక్కువ కావాలని ముఖ్యమంత్రి గారిని అడుగుతానన్నారు. ఇప్పటికీ ఏ ఊర్లో తిరిగినా ఏ గల్లీకి వెళ్లినా కనిపించేవి ఇందిరమ్మ ఇండ్లే.... కానీ ఈ బొందల గడ్డ పార్టీ కట్టించిన ఇండ్లు కనిపించవన్నారు.రుద్రమ చెరువును రిజర్వాయర్ చేయాలని అడిగానని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రిని అడగగానే మోత్కూర్‌కు డిగ్రీ కళాశాల, తిరుమలగిరికి జూనియర్ కళాశాల మంజూరు చేశారన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్లు వేయాలని కోరానన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, నాయకులు సుంకరిజనార్దన్, పాలకుర్తి రాజయ్య కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, జుమ్మిలాల్,గిలకత్తుల రాము గౌడ్, ఫత్తేపురం సుధాకర్, ఎల్సోజు నవీన్, దిలీప్ పాల్గొన్నారు.

తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలవ్యాప్తంగా నీటిలేమితో ఏర్పడిన తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు.మండలపరిధిలోని దూపహాడ్,లింగాల, జల్మాలకుంట గ్రామాలలోని పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు.మార్చి నెల ప్రారంభంలోనే ఎండలు తీవ్రంగా ఉన్నాయన్నారు.చాలా గ్రామాల్లో మంచి నీటి సమస్యతో బాధ పడుతున్నారని, సాగుకు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో తాగు నీరు లేక పరిస్థితి ఇంకా అధ్వానంగా తయారైందన్నారు.ఎండిపోయిన పంటలు పశువులకు ఆహారంగా మారుతుంటే రైతులు దిగాలు పడుతున్నారు.వెంటనే జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోక్యం చేసుకుని సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మంత్రులు సాగర్ ఎడమ కాలువ ద్వారా నేరుగా పాలేరుకు తీసుక వచ్చి చెరువులు, కుంటలు నింపుకొని సాగు, తాగునీరు సమస్య లేకుండా చేసుకున్నారన్నారు.ఉమ్మడి జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసుకుంటే మాత్రమే పరిస్థితి మారుతుందన్నారు.ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గుంజ వెంకటేశ్వర్లు, రైతులు గుగ్గిళ్ళ అంజయ్య, చింతమల్ల జోజి, ధరావత్ సౌర, బిట్టు పుల్లయ్య, ధరావత్ బిక్షా, నాగచారి, సోమయ్య, చంద్రయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



గృహజ్యోతి పథకం ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలో భాగంగా ఇటీవల గృహజ్యోతి (200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంటు) పథకాన్ని మండలంలోని పర్సాయపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దండ వీరారెడ్డి,విద్యుత్ అధికారి సతీష్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండలఅధ్యక్షులు షేక్ యాకుబ్, మహిళా కాంగ్రెస్ మండలఅధ్యక్షురాలు కొరపిడత పద్మ అవిలయ్య యాదవ్, గ్రామ పాల సొసైటీ చైర్మన్ బొడ్డు చెన్నయ్య పాల్గొన్నారు.

రాజకీయాల పట్ల ఆసక్తి లేదు

- సినీ హీరో సుమన్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రస్తుత రాజకీయాల పట్ల తనకు ఆసక్తి లేదని ప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు. ఖమ్మంలో జరిగిన కరాటే కార్యక్రమంలో పాల్గొని తిరిగి హైదరాబాద్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో ఆదివారం స్థానిక రాజుగారి తోటలో కొద్దిసేపు ఆగారు.ఈ సందర్భంగా జిల్లా సుమన్ యువసేన అధ్యక్షులు గుండా వెంకన్న సుమన్‌కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా విలేకర్లు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ విషయమై అడగగా తాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కడ నుండి పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు.పోటీపై వస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. ప్రస్తుతం కళామతల్లి సేవలోనే తరిస్తానని తెలిపారు. రాజకీయాల్లో చేరాలని ఆసక్తి కలిగినప్పుడు తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన సభ్యులు కర్నాటి రంగయ్య, గోపారపురాజు, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, బోనగిరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మారిపెద్ది శ్రీను జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను మండలంలోని దోసపహడ్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ దొంగరి సుధాకర్, ఎంపీటీసీ గద్దల నాగరాజ్, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్, గోపగాని మల్లయ్యగౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు జగన్, గ్రామ ప్రధాన కార్యదర్శి గద్దల వెంకన్న, బొల్లె జానయ్య రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సాగర్ ఎడమకాలువ ద్వారా నీటిని విడుదల చేయకపోవడం వల్ల ఆయకట్టు ప్రాంతంలో ముఖ్యంగా హుజూర్‌నగర్ మండలంలో ఎంతో ఆశతో వరి సాగు నీళ్ల లేక పూర్తిగా చేతికి వస్తున్నందనుకున్న పంట ఎండిపోతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని లక్కవరం గ్రామంలో ఆపార్టీ ఆధ్వర్యంలో ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఎకరానికి రూ.25 నుండి 30 వేల వరకు ఖర్చయిందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంట కళ్ళ ముందే ఎండిపోయి పశువులకు ఆహారంగా మారుతుంటే రైతు దిగాలు పడుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోక్యం చేసుకుని ఎడమకాలువకు నీటి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రైతు సంఘం జిల్లా నాయకులు సభ్యులు, పిన్నపురెడ్డి, వెంకటరెడ్డి, బి.సైదులు, గోపి పాల్గొన్నారు.



మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పిల్లలమర్రి మహాశివరాత్రి ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు .పిల్లలమర్రిలో జరిగే మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం స్థానిక కాంగ్రెస్ జిల్లాకార్యాలయంలో ఆయన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 7 నుంచి 11 వరకు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు, దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణాండ్డి, కౌన్సిలర్ బచ్చల శ్రీనివాస్, శివాలయాల కమిటీ చైర్మెన్ కోట్ల సైదులుగౌడ్, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, చింత వెంకన్న కొండా వెంకన్న శ్రీనివాస్‌గౌడ్, రాపర్తి శివశంకర్‌గౌడ్, దేవాలయాల కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

చివ్వెంల : మండలపరిధిలోని వల్లభాపురం గ్రామంలో డీసీసీ ప్రధాన కార్యాదర్శి మోగదాల లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ జీడిమెట్ల నాగలక్ష్మి లక్ష్మయ్య, సమక్షంలో బీఆర్ఎస్ నుండి యాటకృష్ణ, యాట రమేష్, మధు, తూముల రాజు,నాశబోయిన సైదులు, టిక్కం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభం వెంకన్న, దోనేటి పిచ్చయ్య, కుంభం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఆదివారం స్థానిక 47 వ వార్డులో పోలియో చుక్కల కార్యక్రమాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల జీవితానికి పోలియో చుక్కలు దోహదపడుతాయన్నారు.తల్లిదండ్రులు తప్పనిసరిగా ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా నాయకులు చెంచల శ్రీనివాస్,నాగులవాసు, నేరేళ్ల వేణు, పోలగాని ఉపేందర్,కొండా రాజేష్,రెడ్డిపల్లి శివ,పర్వతం ఉపేంద్రాచారి, ఏఎన్ఎం విజయ,ఆశాకార్యకర్త పారిజాత, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా చక్కని జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ఉపకరిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.స్థానిక 9వ వార్డు అంగన్వాడి కేంద్రం వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ నాయకులు గుండగాని నాగభూషణం, అంగన్వాడీ టీచర్ జానకమ్మ, వైద్యసిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా పిల్లల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు.స్థానిక ఏరియాస్పత్రిలో సహచర వైద్యులతో కలసి చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2364 మందిని నియమించామని , 591 బూత్ లలో ద్వారా పోలియో చుక్కలు వేశామన్నారు. మొదటి రోజు 90 శాతం పూర్తి చేశామన్నారు.ఈ నెల 5 వరకు కార్యక్రమం ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు ఐదేండ్లలోపు పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 0..5 సంవత్సరాల పిల్లలు 92965 మంది ఉన్నారని, పిల్లలకు అంగవైకల్యం రాకుండా పోలియో చుక్కలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్ రెడ్డి,డాక్టర్ వెంకటరమణ, పిల్లల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి స్రవంతి ప్రారంభించారు.అనంతరం కార్యక్రమాన్ని ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ జయ, డీపీఓ కిరణ్, పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, అనంతలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు, 108 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీపీ రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ అన్నారు.ఆదివారం మండలపరిధిలోని పలు గ్రామాలలో పోలియో దినోత్సవాన్ని నిర్వహించారు. కుంచెమర్తి గ్రామంలో ఎంపీపీ పాల్గొని గ్రామంలో పోలియోచుక్కలను వేశారు.ఈ కార్యక్రమంలో.సీహెచ్ఓ చరణ్, ఏఎన్ఎం నాగరాణి,ఆశావర్కర్ విజయ్, అంగన్వాడీ టీచర్ షాహిదాభేగం, మన్నె సుభద్ర, గుండగాని సైదులు,ఏళ్ళ వెంకటరెడ్డి, పెసర సంపత్. తదితరులు పాలుగోన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి,ఏఎన్ఎం భారతి,హెల్త్‌అసిస్టెంట్లు గాజుల సోమన్న,లకావత్ యాదగిరి,అంగన్వాడీ టీచర్ శ్రీదేవి పాల్గొన్నారు.

తిరుమలగిరి :ఐదేండ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు. తిరుమలగిరి ఎక్స్‌రోడ్‌లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, నాయకులు సుంకరి జనార్దన్, నియోజకవర్గ ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, తిరుమణి యాదగిరి, గిలకత్తుల రాముగౌడ్, రాపాక సోమేష్, తదితర నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

కోదాడరూరల్ : పోలియో రహిత సమాజ రూపకల్పన మన ధ్యేయమని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు.పట్టణపరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, ఆర్డీవో సీసీ విక్రమ్ పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని,హన్మయ్యగూడెం గ్రామంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ ప్రారంభించారు. బెట్టెగూడెం, పాలకవీడు గ్రామాలలో పోలియోచుక్కలకేంద్రాలను సందర్శించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది జయమ్మ, విజయ,సుశీల,అంజలి,అంగన్వాడీ టీచర్స్ మనెమ్మ,ఆశావర్కర్లు స్వాతి, ఉపేంద్ర,కవిత పాల్గొన్నారు.

మోతె: మండలంలో నిర్వహించిన పల్స్‌పోలియో విజయవంతమైంది.మండల వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ 33 కేంద్రాల్లో 2,247 మంది పిల్లలకు చుక్కలు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సీత,సూపర్‌వైజరు నాయిని శ్రీనివాస్, ఆరోగ్య వైద్య సిబ్బంది జి.రాజేందర్ ప్రసాద్, ఎం.పద్మ, ఎస్.నాగమణి, పి.విజయశ్రీ పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని మిర్యాల పీహెచ్‌సీ ఏరియా సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జి.చంద్రశేఖర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత, పి.హెచ్.ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ,జ్యోతి,సరిత, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పరామర్శ

తిరుమలగిరి:పట్టణంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మాజీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు దుంపల కృష్ణారెడ్డి మాతృమూర్తి దుంపాల భాగ్యమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్, నాయకులు బర్ల వెంకన్న, బాబు, నాని, నరేష్ పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందించాలి

మునగాల:మోతె సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థికసాయం అందించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, విజరాఘవాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకరి పిచ్చయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.కనీస ఆర్థిక స్తోమతలేని మృతు ల కుటుంబాలకు ప్రస్తుతం పూట గడవని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికే బాధిత కుటుంబాలకు గ్రామస్తులు తోచినంత సహాయం అందిస్తున్నారని తెలిపారు.

ఘనంగా బాలరాజ్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రామాజీపేట గ్రామశాఖ అధ్యక్షులు కుండే సిద్దులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కృష్ణస్వామి, మాజీ ఉపసర్పంచ్ మొగిలిపాక శంకర్, ఆరే జహంగీర్ గౌడ్, కోలా యాదగిరి గౌడ్, ఆరె యాదగిరి, బండ యాదగిరి, మొగిలి పాక నరసింహులు, మణికంఠ, పుట్టల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణం అర్బన్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలోని గ్రుహజ్యోతి (200మూనిట్ల ఉచిత కరెంట్), మహాలక్ష్మి గ్యాస్ పథకాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను విడుదలవారీగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , కౌన్సిలర్లు జిట్ట వేణుగోపాల్, కైరంకొండ వెంకటెష్, సాలాఉద్దిన్, పట్టణ నాయకులు అనీల్ పొలిశెట్టి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్,మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణా రెడ్డి, బీసుకుంట్ల సత్యనారాయణ, అవీస్,మజర్ లు పాల్గొన్నారు.

మార్చినుండే దంచికొడుతున్న ఎండలు

- ఉదయం 10 తర్వాత బయటకు రావాలంటే భయపడుతున్న జనం
- ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతాయి: నిపుణులు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఈ ఏడాది ఎండలు మార్చినెల ప్రారంభంనుంచే దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉడడంతో వారంరోజుల నుండి ప్రజలు 10 దాటిందంటే రోడ్లపైకి రావడానికి జంకుతున్నారు. ముఖ్యంగా ప్రయాణీకులు, ద్విచక్ర వాహనదారులు ఎండల తీవ్రత తాళలేక అస్వస్థతకు గురవుతున్నారు. ఆలేరు పట్టణంలో హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై మధ్యాహ్నం ఒంటిగంట అయింది అంటే వాహనాలు తిరగడం లేదు. పాఠశాల విద్యార్థులు ఉక్క పోతకు తాళలేకపోతున్నారు. మరో వైపు ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకి వెళ్లి వస్తున్న క్రమంలో ఎండల కారణంగా ఇబ్బందులకు గురవుతున్నారు. 12 గంటల సమయం అయ్యిందంటే ప్రజలంతా ఇండ్లకే పరిమితం అవుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఉదయాన్నే ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించుకొని ప్రయాణిస్తున్నారు. వృద్ధులు పిల్లలు 10,11 గంటలలోపే ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. తిరిగి సాయంత్రమే ఎండల తీవ్రత తగ్గాక ఎక్కడినుండి ఎక్కడికైనా వెళ్లాలి. మంచినీటిని విరివిగా తీసుకోవాలి. ఉన్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని వాతావరణం పరిశీలకు చెబుతున్నారు. తప్పనిసరి మధ్యాహ్నవేళలో ప్రయాణించే వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణిస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండల కారణంగా, ఉపశమన చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ఐడెడ్, ప్రైవేట్ పాఠశాలలలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రాథమిక ఉన్నత పాఠశాలలు వంటి బడులు ఉదయము 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకే జరుగుతాయి. విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్నం భోజనం అందిస్తారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 18 తేదీ నుండి విద్యాశాఖ నిర్వహించనుంది. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో ఏప్రిల్ 24 వ తేదీ నుండి జూన్ 11 వరకు సెలవులు ఉంటాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఎండలు బాగా కొడుతూ ఉండడంతో ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో పంటచేలు వరిచేలు నేరేలు భారత్తున్నాయి. సకాలంలో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తల్లడిల్లుతున్నారు. మండల ప్రజలు ఎండల తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు చెరుకు రసం, శీతల పానీయాలు, కొబ్బరి బోండాలు, ఫ్రూట్ జ్యూస్ సేవిస్తూ ఎండల తీవ్రతనుండి ఉపశమనం పొందుతున్నారు.

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి: పీహెచ్‌సీ డాక్టర్ నవీన్ కుమార్

ప్రతి ఒక్కరూ ఎండల తీవ్రతను తట్టుకునేందుకు జాగ్రత్తలు పాటించి రానున్న ఎండల తీవ్రత నుండి ఉపశమనం పొందాలి. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఉదయం 10, 11లోపు, సాయంత్రం ఐదు గంటల తర్వాత ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. కొబ్బరినీరు సేవించాలి, రోజుకు కనీసం ఐదు లీటర్ల మంచినీరు తాగాలి. వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్త చర్యలతోనే ఎండ తీవ్రత నుండి తనను తాను సంరక్షించుకోవచ్చు.

రూ.500లకే నేరుగా గ్యాస్ సిలిండర్ అందించాలి

- వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ



నవతెలంగాణ-గుండాల

మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500లకే నేరుగా గ్యాస్ సిలిండర్ అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ అన్నారు. ఆదివారం ఆమె మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ అందించే పథకాన్ని తెలంగాణ మహిళలు స్వాగతిస్తున్నారని, మొత్తం డబ్బులు చెల్లిస్తేనే రూ.500 లు పోను మిగతా డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు అనే పద్ధతి సరియైనది కాదన్నారు. గత ప్రభుత్వాలు సైతం ఇదే పద్ధతి చెప్పి గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ అంటూ మహిళా లోకాన్ని మోసం చేశాయని తెలిపారు. ప్రభుత్వం గ్యాస్ కంపెనీలతో మాట్లాడి నేరుగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాతాలు సరిగా లేకపోవడం, డబ్బులు పడకపోవడం లాంటి గత అనుభవాల దృష్ట్యా బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులను ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వ హామీలో భాగంగా మహిళలకు రూ.2500 రూపాయలు ప్రతి నెల అందించే పథకాన్ని వీలైనంత త్వరగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మి, తీగల సావిత్రి, అక్షంతల మల్లమ్మ, జటింగి సత్తమ్మ, జటింగి మమత తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం చైర్మెన్‌కు ఘనసన్మానం



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పురపాలక సంఘం నూతన చైర్మెన్‌గా ఎన్నికైన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో క్రీడాకారులను క్రీడా సంఘాలను సమన్వయం చేసుకుంటూ క్రీడా మైదానాలను, క్రీడలను అభివృద్ధి చేస్తామని క్రీడాకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా గత నెలలో థాయిలాండ్‌లో నిర్వహించిన 28వ మాస్టర్ అసోసియేషన్ ఆసియా స్థాయి పోటీలలో పాల్గొని ఒక బంగారు మూడు కాంస్య పతకాలు సాధించిన అంబోజు అనిల్ కుమార్‌ని మరియు జాతీయ స్థాయిలో బంగారు పథకం సాధించిన శ్రీనివాస్‌కి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భువనగిరి పురపాలక సంఘం చైర్మన్ ఘనంగా సత్కరించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు యువత రాష్ట్ర జాతీయ స్థాయిలో భువనగిరికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ ఉపాధ్యక్షులు మాటూరి వినోద్ కార్యవర్గ సభ్యులు సునీల్, వినోద్, అనిల్, కోమల్, విజయ్, సుమన్, శివ, సాయి, దుర్గాప్రసాద్, భగవాన్, గణేష్, శ్రీకాంత్ శ్రవణ్ గణేష్ మల్లేష్ కృష్ణ శ్రీకాంత్, సాయి నవీన్ ప్రదీప్ పాల్గొన్నారు.

హత్యచేసినోడే.. పరామర్శకు వెళ్లినట్టుంది

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య యాదవ్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు మేడిగడ్డ ప్రాజెక్ట్ పర్యటన చూస్తే హత్య చేసిన హంతకుడే పరామర్శకు వెళ్లినట్టుగా ఉందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, నాయకులు అవ్వారి సుబ్బారావు, ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, వలిగొండ మాధవ్, భగవంతు, పగిళ్ల రవీందర్, నరసింహ తదితరులు ఉన్నారు.

ఆరు హామీలను అమలు చేయడం ఖాయం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలనూ అమలు చేయడం ఖాయమని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగయ్య, చెక్క వెంకటేష్, మచ్చ నరసింహ, మచ్చ ఇస్తారీ, చెక్క రాజు, బాలరాజు, పాల్గొన్నారు

క్రికెట్ టోర్నమెంట్ విజేతకు బహుమతి ప్రదానం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్లంబావి, కొయ్యలగూడెం ప్రీమియం లీగ్ సీజన్-1లో బాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో తూర్పునూరి లింగస్వామి టీమ్ మొదటి బహుమతిగా రూ.55,000 రెండో బహుమతిగా శివం డెవలపర్స్ రూ.30 వేల 116 నగదు గెలుచుకున్నారని ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి బహుమతి 55000/- గంజి కృష్ణ, రెండో బహుమతిగా 30116/- కంది రవికాంత్, షీల్డ్ బహుమతి దాతగా మాచర్ల సంతోష్ కుమార్ ప్రదానం చేసినారు. ఇట్టి కార్యక్రమములో వైకేపీఎల్ సీజన్-1 ఆర్గనైజింగ్‌గా గుర్రం భాస్కర్ రెడ్డి,కంకల గణేష్, పన్నాల మధు, కొయ్యడి రమేష్, మరియు ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మవెంకటేశం, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీ కంది భూపాల్ రెడ్డి, బడుగు అశోక్, పాలద్రి బిక్షపతి, బడుగు శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు వంట సామగ్రి అందజేత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన సీఆర్పిఎఫ్ జవాన్ మారుపాక రాజిరెడ్డి 1987-88 ఎస్ఎస్సి పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వంట సామాగ్రిని స్వంత నిధులతో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థి, మాజీ సర్పంచ్ మోత్కూర్ అయిలయ్య మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న వారు పాఠశాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాజు రెడ్డి మాట్లాడుతూ స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులందరూ స్కూలు అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బైరి విశ్వనాథం, గడ్డంసిద్ధులు, రాజబోయిన కొండల్, సత్యవతి, జన్నే బాలరాజు, పరుష బంగారయ్య, ఏమల్ల అరుణ, మాటూరి నర్సింలు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఆదివారం ఆర్పీపీ యూత్, సంధ్యా డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని సురుపంగ చందు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలు దంత వైద్య శిబిరంలో పాల్గొని వారి దంత సమస్యలను డాక్టర్ సుధీర్ రెడ్డికి తెలియజేశారు. శిబిరంలో పాల్గొన్న వారందరికీ ట్యాబ్లెట్లు, టూత్ బ్రష్, టూత్ పేస్ట్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్తల శ్రీనివాస్, ఎడమ పెంటయ్య, కొండోజు జంగాచారి, శ్రీనివాస్ చారి, భువనగిరి ఉపేందర్, కొండోజు సాయి, చింతల శ్రీశైలం, ఉగ్గి దుర్గాప్రసాద్, సిరికొండ తేజ, దొమ్మాటి ఉదయ్, నవీన్, దినేష్, రోహిత్, అజయ్, అనిల్, ఉదయ్, వినయ్‌లు పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రాములు



నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్‌గా బానోతు రాములు నాయక్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిలియా నాయక్ నియమించారు. ఆదివారం భువనగిరి రహదారి బంగ్లాలో నియామక పత్రాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు రహదారి బానోతు రామును కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో సురకంటి సత్తి రెడ్డి.శామ్ గౌడ్.గడ్డం బాల్ రెడ్డి.రాజేందర్ నాయక్.భూక్యా రమేష్ నాయక్.సతీష్ నాయక్.భిన్న నాయక్.వీరు నాయక్. నెహ్రు నాయక్. ఆగయ్య. బస్వయ్య. అచ్చయ్య.బెండ ప్రవీణ్. పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వట్టిపల్లి మల్లమ్మ కుమార్తె వివాహం ఆదివారం జరిగింది. ఇట్టి వివాహానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో పదివేల రూపాయల సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామ శివారులో అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి బైక్ పైనుంచి పడి మృతి చెందినట్లు తెలుస్తుందని ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. మృతుడు మసీదుగూడెం కు చెందిన మహమ్మద్ గోరేమియా వయస్సు 30 సంలు పోలీసులు గుర్తించారు.ఘటన స్థలాలను చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అశోక్ రెడ్డి తెలిపారు.

బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి నిర్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ బ్యాడ్మింటన్ కోర్టును గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులందరూ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, మిర్యాల నాగార్జునలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈడెం శ్రీనివాస్, అవనిగంటి నాగేష్, పాశం సతీష్ రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, తాటిపాముల కిరణ్, పిట్ట మహేందర్ రెడ్డి, పిట్ట రాజిరెడ్డి, వరికుప్పల కిషోర్ వర్మ, రాజేంద్ర వర్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.

నెల వేతనంతో పీహెచ్‌సీలో వాటర్ ప్లాంట్

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన నెల జీతంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆయన పిహెచ్సిలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు పోలియో చుక్కలు వేయడం ద్వారా శారీర దారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న విద్యుత్ సమస్యను సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు.వైద్యులకు సమావేశం గది కావాలని కోరగా ఆసుపత్రి ఆవరణలోనే భూమిని పరిశీలించి నిర్మాణం చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం ,జెడ్పిటిసి అనురాధ ,మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ , కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేశం ,నాయకులు గుల్లపల్లి భరత్, బంధారపు బిక్షపతి ,పన్నీరు భరత్ ,బిట్టు హరీష్ తదితరులు పాల్గొన్నారు. లిఉర్దూ పాఠశాల భవనస్లాబ్ పనలు ప్రారంభంలి పట్టణం లోని మూడో వార్డు మసీదు వద్ద ఉన్న నూతన ఉర్దూ పాఠశాల భవన స్లాబ్ పనులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు.గతంలో ఈ భవన నిర్మాణానికి లక్ష రూపాయలు సహాయాన్ని అందజేసిన ఆయన స్లాబ్ నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తో పాటు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో వ్యాయామవిద్య నిర్లక్ష్యం



- పీఈటీ టీచర్ల మహాపాదయాత్ర.. మద్దతు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ అసమర్ధ పాలన వల్ల విద్యలో అంతర్భాగమైన వ్యాయామ విద్య పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలంగాణ అన్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాధగోని సైదులు గౌడ్ విమర్శించారు. పిఈటి ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆదివారం వారు యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ వరకు న్యాయం కోసం మహాపాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 46 71 ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో 730 ఫిజికల్ డైరెక్టర్లు 22 65 పీఈటిలు పనిచేస్తున్నారన్నారు.16 76 ఉన్నత పాఠశాలలో పిఈటి పోస్ట్ లేకుండా ఖాళీగా ఉన్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ లో విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో 164 పోస్టులు మాత్రమే చూపించారని విమర్శించారు. ఈ యాత్రకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించి వారి సమస్యల్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బీబీనగర్ లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి ,సుధాకర్ ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ,కార్యదర్శి ఉపేందర్ ,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతోపాటు వ్యాయామ నిరుద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు


భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరి

పల్స్ పోలియో కార్యక్రమంలో రెండు పోలియో చుక్కలు వేయించి పిల్లల బంగారు భవిష్యత్తు కాపాడాలని భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రారంభమయిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని అయన భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. భారతదేశం 2012లోనే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందిందని, అయినా మన పక్క దేశాల్లో పోలియో వ్యాధి సంబంధించిన వైరస్ ఉన్నందున మన దేశం ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మాస్ పోలియో చుక్కల కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే మాట్లాడుతూ.. జిల్లాలో 63,405 మంది 0- 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈరోజు ఎవరైనా పల్స్ పోలియో చుక్కలు వేయబడని చిన్నారులకు తిరిగి రేపు 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని, సిబ్బంది అందరి వద్ద వైద్యాధికారులు, జిల్లా వైద్యాధికారి ఫోన్ నెంబర్లు ఉంచుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి మాట్లాడుతూ.. వ్యాక్సిన్ తగినంత టెంపరేచర్ లో ఉండేటట్లు కోల్డ్ చైన్ సిస్టం పాటించేలా సంబంధిత సూపర్వైజర్లు చుక్కల కేంద్రాలను సందర్శించి మానిటరింగ్ చేయాలన్నారు. అలాగే ఇటుక బట్టి, నూతన భవనాల నిర్మాణం దగ్గర ఉన్న పిల్లలకి కూడా వ్యాక్సిన్ వేయాలన్నారు. రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన చుక్కల కేంద్రాల లోని స్వచ్ఛంద కార్యకర్తల ద్వారా ప్రయాణించే 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. ఈరోజు సాయంత్రం వరకు 100% లబ్దిదారులకు చుక్కలు వేసేలా చూడాలన్నారు. ఈరోజు కార్యక్రమం ముగిసే వరకు 60868 (96%) 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగిందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి. హెచ్.ఎస్ డా. చిన్నా నాయక్, మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్లు సాయిరాం, కైరంకొండ వెంకటేష్, లక్ష్మి సతీష్ యాదవ్, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఆలేరు టౌన్..

బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..

భువనగిరి పట్టణ 23వ వార్డు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆదివారం పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బర్రె ఇందిరా, సోనీ, దర్గాయి లక్ష్మమ్మ, మౌనిక ,పూజ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్:

పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జి అశోక్ అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం పిహెచ్సి డాక్టర్ నవీన్ కుమార్‌తో కలిసి అయన ప్రారంభించి మాట్లాడారు. పల్స్ పోలియో విజయవంతం కోసం ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారన్నారు. మూడో తేదీన బూతులెవల్లో, 4, 5వ తేదీలలో ఇళ్లలోకి వెళ్లి పోలియో చుక్కలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జుకంటి కిష్టయ్య పాపయ్య, కాంగ్రెస్ నాయకులు బండ వీర మల్లయ్య, రమేష్, వైద్యులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండు మల్కాపురం, పంతంగి, నేలపట్ల ఆదివారం ఎంపీటీసీలు చిట్టంపల్లి శ్రీనివాసరావు బోయ ఇందిరసంజీవ తడక పారిజాతమోహన్ నేత ఆయా గ్రామాలలో పోలియో చుక్కలు వేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు వారి చేతుల మీదుగా పోలియో చుక్కలు వేశారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియోను వేయించండి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ డాక్టర్ జ్యోతి,ఏఎన్ఎం దేవిక ఆశ వర్కర్లు సుజాత,తిరుమల,లలిత అంగన్వాడీ టీచర్స్ శోభ,శిరీష రమాదేవి,జయమ్మ పాల్గొన్నారు.


భువనగిరి రూరల్..

భువనగిరి రూరల్

మండలంలోని బస్వాపురం గ్రామంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీరో నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని అనాజిపురం గ్రామములో పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా స్థానిక (సిపిఎం నాయకురాలు) ఎంపీటీసీ కల్పన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ ఏదునూరి నరేష్, పాల సంఘం మాజీ చైర్మన్ ఏదునూరు మల్లేశం, మాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ మైలారం వేకటేష్, బత్త అశోక్ ఏఎన్ఎం కస్తూరి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్:

మండలంలోని మల్లాపురం గ్రామపంచాయతీలో ఆదివారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో నివారణ ప్రోగ్రాం ముఖ్యఅతిథిగా మల్లాపురం ప్రాదేశిక సభ్యురాలు కర్రే విజయ వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయ మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరి పోలియో చుక్కలు వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కర్రే వీరయ్య డాక్టర్ మూల్యాంక, ఏఎన్ఎం చంద్రకళ, ఆశ సభ్యురాలు సిద్ధమ్మ, గ్రామపంచాయతీ కారోబార్ కర్రె చంద్రశేఖర్, పెద్దల ఐలయ్య, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com



మైసయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

చిట్యాల టౌన్:చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వరికుప్పల మైసయ్య గుండెపోటుతో మరణించగా ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీత వెంకటయ్య ఆదివారం అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు.



ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

- పార్కుల స్థలాలను విస్తరిస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం తిప్పర్తి మండలకేంద్రంలో తోపాటు, మర్రిగూడ గ్రామంలో పర్యటించారు. ాముందుగా తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న పార్కును హై మాస్ట్ లైట్లను, నిర్మాణంలో ఉన్న బైపాస్ సెంట్రల్ మీడియన్ పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న కూరగాయలు, పండ్లు, పూలు అమ్మే వ్యాపారులతో మాట్లాడారు. ప్రధాన చౌరస్తాలో ఉన్న పార్కు స్థలాన్ని విస్తరిస్తామని, అంతేకాక మంచి లైట్లు ఏర్పాటు చేయడమే కాకుండా, నీటి ఫౌంటెన్ ఏర్పాటు చేసి వ్యాపారులు సులభంగా వ్యాపారం చేసుకునేందుకు అనుగుణంగా ఉండేలా పెద్దనైన పొడవాటి చెట్లు నాటించి నీడ కల్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతేకాక గృహ జ్యోతి పథకం కింద రెండు వందల రూపాయల లోపు బిల్లు వచ్చే వారికి రాష్ట్రం ప్రభుత్వం విద్యుత్ బిల్లు మాఫీ చేసిన విషయాన్ని తెలిపారు. ఈనెల 11వ తేదీ నుండి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నట్లు వెల్లడించారు. మర్రిగూడెంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. గ్రామపంచాయతీ వద్ద గృహ జ్యోతి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి జీరో బిల్లును మీటర్ నుండి తీసి లబ్దిదారులకు అందజేశారు.మంత్రి వెంట నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో రవికుమార్, విద్యుత్ శాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు పాశం రాంరెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

లేబర్ అధికారుల ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

- పెండింగ్ క్లయిమ్స్ వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నూతన ప్రభుత్వం కార్మిక శాఖను సమీక్షించి లేబర్ అధికారుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ శాఖలో నూతన నియామకాలు లేక కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో విచారణ చేసి క్లయిమ్స్ విడుదల కాక వందలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కార్డులు రెన్యువల్ ,కుటుంబ సభ్యుల చేర్పింపు, ప్రసూతి ,వివాహ కానుకలు కార్మికులకు అందజేయడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం నివారించాలని డిమాండ్ చేశారు.పనులు కోల్పోతున్న రోజువారి అడ్డా కూలీలను సంక్షేమ బోర్డు ద్వారా నమోదు చేసుకొని సగం కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ అధ్యక్షుడు సలివోలు సైదాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బైరోజు ఆంజనేయులు, కోశాధికారి కావునపల్లి సురేష్, సహాయ కార్యదర్శి గడగోజు సైదాచారి, ప్రచార కార్యదర్శి గడగోజు శ్రీనివాసచారి, సభ్యులు విశ్వనాధుల ఈశ్వరాచారి, రత్నాచారి ,మదనాచారి, భాస్కరాచారి, పోలోజు రవి, విశ్వనాధుల శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష లేకుండా చూడాలి

నవతెలంగాణ-పెద్దవూర



తల్లి దండ్రులు లింగ వివక్ష లేకుండా చూడాలని ఆడ, మగ ఇద్దరు సమానమే నని అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చలకుర్తి అంగన్వాడీ కేందాలు, పొట్టేవాని తండా, పడమటి పూలగూడెం అంగన్వాడీ కేంద్రాలలో లింగ వివక్ష తగదు అందరూ సమానమే నని వారికీ అవగాహన కల్పించారు. లింగ వివక్ష అనే ఆలోచన ఉండరాదన్నారు. ఆడ, మగ సమానమేనని అన్న భావన ప్రతి ఒక్కరిలో కలిగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. మహిళలను గౌరవించే సమాజం ఉన్నతంగా నిలబడుతుందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, తమదైన శైలిలో సత్తా చాటుతున్నారని చెప్పారు. లింగ వివక్షకు సంబంధించి సమాజంలో గణనీయమైన మార్పు రావాలన్నారు.ఆడ,మగ ఇద్దరిని సమానంగా చూచినప్పుడు వారిలోఎలాంటి బావన ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాంతమ్మ,నారాయణమ్మ యాదమ్మ మంగమ్మ ఆయా పద్మ, ఆశావర్కర్లు, అంగన్వాడీ గ్రామస్తులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్మికుల కోసమే ఉచిత ఆరోగ్య పరీక్షలు



నవతెలంగాణ-పెద్దవూర

కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసమే తెలంగాణ భవన ఇతర నిర్మాణరంగ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నల్గొండ ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది షేక్ నజీర్ తెలిపారు. ఆదివారం స్థానిక మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, అడిషనల్ కమిష నర్ గంగాధర్ ల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం లో భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలారు.ఈ సందర్భంగా భవన ఇతర నిర్మాణరంగ కార్మికులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా కార్మికులు 110 రూపాయలు మాత్రమే చెల్లించి మీసేవ కేంద్రాల్లో కార్మిక గుర్తింపు కార్డులు పొందాలన్నారు. కార్డుల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. కార్మిక శాఖ కార్డులు పొందిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆరు లక్షల 30 వేల 38 రూపాయలు వారి కుటుంబానికి అందుతాయన్నారు. అలాగే సహజ మరణం సంభవిస్తే 1,30,000 వస్తాయన్నారు. అంతే గాక పెళ్లిళ్లకు ముప్పైవేల రూపాయలు, కాన్పులకు ము ప్పై వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుం దన్నారు. అందుకే కార్మికులు స్థానిక లేబర్ ఆఫీస్ లో సంప్రదించి గుర్తింపు కార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త రమేష్, క్యాంపు సమన్వయకర్త మల్లేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పెట్టాల్సింది సీసీ కెమెరాలు కాదు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీకెమెరాలు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనడం సబబు కాదని,పెట్టాల్సింది పౌష్టికాహారం అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంతో మంచి ఉద్దేశంతో 40 ఏండ్ల కింద కేంద్ర ప్రభుత్వం అప్పుడే పుట్టిన చిన్నారి నుండి 5 సవంత్సరాల చంటి పిల్లలకు పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్యకరంగా ప్రాథమిక దశలో ఎదగనిచ్చేందుకు ఐసీడీఎస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కానీ ఆ ఉద్దేశం నెరవేరని పరిస్థితి ఉందన్నారు.ఇటువంటి తరుణంలో సీఎం సీసీ కెమెరాలు పెట్టాలని అధికారులకు ఆదేశాలివ్వడం అన్యాయమన్నారు.అంగన్‌వాడ కేంద్రాలకు ఏండ్లతరబడిగా సొంతభవనాలు లేక అద్దెభవనాల్లోనే నడుస్తున్నాయని తెలిపారు.అద్దెబిల్లులు రాక టీచర్లు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు.కనీసం వారికి ప్రయాణచార్జీలు కూడా ఇవ్వడం లేదన్నారు.కానీ ప్రతి నెలలో సెక్టార్, ప్రాజెక్ట్ సమావేశాలతో పాటు ప్రభుత్వ కార్యకలాపాలకు వెళ్ళటం వల్ల టీచర్లపై అదనపుభారం పడుతుందన్నారు. చాలాకేంద్రాల్లో ఆటవస్తువులు లేవన్నారు.ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆటా,పాట కార్యక్రమానికి అంగనివాడి టీచర్లు స్వంత ఖర్చులు పెట్టాల్సి వస్తుందన్నారు.పుట్టిన రోజు వేడుకలు, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించడం టీచర్లకు భారంగా మారిందని తెలిపారు.నెలనెలా వేతనాలు ఇవ్వాలని, అద్దె బకాయిలు చెల్లిచాలని, పని భారం తగ్గించి రికార్డ్స్ రాయడం, ఆన్ లైన్ యాప్ లు నిర్వహించడం వల్ల మానసిక ఒత్తిడిని ఎదర్కొంటున్నారని వివరించారు.ప్రభుత్వ కార్యక్రమాల ఒత్తిడిని తగ్గించి అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నడిపించేందుకు అధికారులు విజిటింగ్ పేరుతో చేసే ఒత్తిడిని తగ్గించుకోవాలని కోరారు.

దేవస్థాన కమిటీని రద్దు చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని చర్లగూడెం, శివన్నగూడ, నర్సిరెడ్డి గూడెం గ్రామాల పరిధిలోని శ్రీ నీలకంఠ రామస్వామి దేవాలయానికి సంబంధించి శనివారం నూతనంగా ఎన్నుకున్న దేవస్థాన కమిటీని రద్దు చేయాలని చర్లగూడెం గ్రామానికి చెందిన ఎరుకల నిరంజన్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీలో చర్లగూడెం, నర్సిరెడ్డి గూడెం గ్రామాలకు ప్రాతినిధ్యం కల్పించలేదని పేర్కొన్నారు. అందుకే ఆ కమిటీని రద్దు చేసి చర్లగూడెం, నర్సిరెడ్డి గూడెం గ్రామస్తులకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోసారి దేవాలయ నూతన కమిటీని వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేశవులు తదితరులు పాల్గొన్నారు.



ఎండిన పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

నవతెలంగాస-చిట్యాలటౌన్

మండలంలోని ఆరేగుడెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు ఆదివారం ఎండిపోయిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం మాట్లాడుతూ పక్కనే పిల్లాయిపల్లి ఉన్నా చుక్క నీరు లేక భూగర్భజలాలు అడుగంటి వేసవి కాలం రాకముందే పంట పొలాలు ఎండి పోవడం పాలకుల, అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని వారు అన్నారు. ఓ వైపు పంటలకు రోగాలు వచ్చి పెట్టుబడులు మోయలేని భారంగా రైతులకు మారిందని, మరోవైపు నీరు లేక ఎండిపోయిన వరిని పశువుల మేతకు అమ్ముకోవాల్సి వస్తోందని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు క్షేతస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు అందించి అన్నదాతలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లడే రాములు, అవిశెట్టి శంకరయ్య, సపిడి ఆంజనేయులు, నరేష్, లక్ష్మమ్మ మెంటె కిష్టమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వంలోనైనా పెండింగ్ బకాయిలు వచ్చేనా ?

- బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్ష సాధింపుగా వ్యవరించి అనే బిల్లులను పెండింగ్‌లో ఉంచిందని, కొత్త ప్రభుత్వంలోనైనా పెండింగ్ బకాయిలు మంజూరు అవుతాయని ఎదురుచూస్తున్నామని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. ఆయన ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ గత పాలకులు జీతం సకాలంలో ఇవ్వకపోవడం, పిఆర్సి ఏరియర్స్ బకాయిలు విడుదల చేయకపోవడం, సిపిఎస్ వారి డిఎ ఏరియర్స్ విడుదల చేయకపోవడం, జిపిఎఫ్, టిఎస్ జిఎల్, సరెండర్ లీవ్, మెడి కల్ బిల్లులు లాంటివి ఎన్నో ఆర్థిక పరమైన బిల్లులను పెండింగ్ లో పెట్టి ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆర్థికంగా దెబ్బతీశారని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చాకనైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డిఎలు మంజూరు అవుతాయని, రావలసిన అన్ని రకాల బకాయిలు మొత్తం విడుదల అవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారనీ ప్రభుత్వం ఇప్పుడు డిఎలు మొత్తం విడుదల చేయకుంటే పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయితే ఇప్పట్లో ప్రకటించడానికి అవకాశం లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా సుమారు 8 నెలల వరకు ఎన్నికలు వరుసగా ఉన్నాయనీ ఎన్నికల నోటిఫికేషన్లు అడ్డుగా ఉంటాయని ఉద్యోగులు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారనీ పేర్కొన్నారు. ఉద్యోగులకు రావలసిన ఆర్థికమైన అంశాలను పెండింగ్ లో పెట్టడం. ఉద్యోగు ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశను కలిగి స్తుందని అన్నారు. జూలై 2022, జనవరి 2023, జూలై 2023 నుంచి చెల్లించాల్సిన మూడు విడతల కరువు భత్యం మొత్తం 10.92 శాతం మంజూరు చేయాలని కోరారు. మరొక డిఎను కేంద్రప్రభుత్వ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు అందించే దిశగా అడుగులు వేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మూడు డిఎలను పెండింగ్ పెట్టడం ఆందోళన కలిగిస్తున్న అంశమని నెలజీతంపై అధారపడే ఉద్యోగ వర్గాలకు సకాలంలో కరువుభత్యం చెల్లించాలని కేంద్రం డిఎ ప్రకటించిన నెలలోపు కరువుభత్యం మంజూరు చేసే విధంగా ఒక విధాన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటుంచలని ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మూడు పెండింగ్ డిఎలను వెంటనే ప్రకటించాలని కోరారు.సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు గోపీ,మక్క,నెహ్రూ, సైదా,శ్రీను తదతరులు పాల్గొన్నారు.

ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణానికి చెందిన డా.దైద రవి ఇటీవల వెలువడిన ఉపాధ్యాయ ఫలితాలలో మూడు ఉద్యోగాలు సాధించారు. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన డా.దైద రవి పేద కుటుంబంలో జన్మించి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ నుండి డిగ్రీ వరకు పట్టణంలోని నాగార్జున జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో, పీజీ ఇంగ్లీషు హైదరాబాదులోని నిజాం కాలేజీలో పూర్తి చేశారు. ఎల్కేజీ నుంచి పీహెచ్డీ వరకు విద్యాబోధన చేసిన అనుభవం ఉన్న అతను ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంగా పెట్టుకొని ఒకేసారి జూనియర్ లెక్చరర్ ఇంగ్లీష్ మరియు గురుకుల పిజిటి ఇంగ్లీషు, గురుకుల టీజీటీ ఇంగ్లీషు పోస్టులకు ఎంపికైనారు. ఈ సందర్భంగా డా.దైద రవి మాట్లాడుతూ తనకెంతో ఇష్టమైన జూనియర్ లెక్చరర్ పోస్ట్‌లో జాయిన్ అవుతానని చెప్పాడు. అతని భార్య సంధ్య కూడా ప్రస్తుతం హాలియాలోని బీసీ గురుకుల స్కూలులో ప్రిన్సిపల్‌గా పని చేస్తుండడం విశేషం. అతని కుటుంబ సభ్యులు మరియు మిత్రులు జాజుల లింగంగౌడ్, అనంతుల సోమయ్య, రమేష్ ముదిరాజ్, కొమ్ము కిరణ్, అంజి యాదవ్ ప్రశంసలు కురిపిస్తూ అభినందనలు తెలిపారు.

హాలియా సీఐగా జనార్దన్‌గౌడ్

నవతెలంగాణ-హాలియా



హాలియా నూతన సీఐగా జనార్దన్ గౌడ్ నియమితులయ్యారు. శనివారం బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన రాఘవరావు నల్గొండ ఎస్‌బికి బదిలీ అయ్యారు. ఎస్సై సతీష్ రెడ్డి స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడానికి ఎల్లవేళల కృషి చేస్తామని ఆయన అన్నారు.



రెండు చుక్కలతో వైకల్యం దూరం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెండు పోలియో చుక్కలతో వైకల్యం పూర్తిగా దూరమవుతుందనీ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పోలియో ఆదివారాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, 43 వార్డు లోని సీతరంపురం, పలు ప్రాంతాలలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 5సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి వైకల్యం లేకుండా చూడాలని తల్లిదండ్రులు, వైద్య సిబ్బందిని కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి జాని, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు మెహరాజ్, షాహీన్, శబన ఆశ వర్కర్లు వసంత తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్:నిండు జీవితానికి రెండు చుక్కలు అని నందికొండ 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ అన్నారు. ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 3వవార్డు లోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. పల్స్ పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకు ఏటా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం చేపడుతొందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను తప్పక వేయించాలని విజ్ఞప్తి చేశారు.ఆదివారం అందుబాటులో లేనివారు సోమవారం,మంగళ వారాల్లో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుధా,పుష్ప,కోప్పిశెట్టి నరసింహారావు(చిన్ని),వల్లపు రెడ్డి, ఊర శ్రీనివాస్, మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ:మండల కేంద్రంలో ఆదివారం ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో నివారణకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని సూచించారు.ఆదివారం పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులకు నేడు కూడ మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయటం జరుగుతుందని,అందుకు చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యుల దీపక్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరేండ్లు నిండితేనే 1వ తరగతిలో అడ్మిషన్

- కేంద్రం కీలక సూచనలు
- ఆచరణలో సాధ్యపడుతుందా..!

నవతెలంగాణ-నకిరేకల్

ఒకప్పుడు పిల్లలను స్కూల్‌లో జాయిన్ చేయాలంటే కనీసం ఐదు నుంచి ఆరేళ్ళు వచ్చే వరకు ఆగి జాయిన్ చేసేవారు.కానీ ఇప్పుడు అన్ని మారిపోయాయి. మారుతున్న తరాన్ని బట్టి ఇప్పుడు ఉండే పిల్లలు కూడా ఈ వేగవంతమైన తరంలో ముందుడాలని తల్లి తండ్రులు తమ పిల్లలను మూడు నుంచి నాలుగేళ్లకే స్కూల్స్ లో జాయిన్ చేసేస్తున్నారు.ఇలా ఒకరిని చూసి మరొకరు పోటీ పడుతూ ఉన్నారు. కానీ ఇకపై ఆరేళ్ల నిండిన చిన్నారులకే ఒకటవ తరగతిలో ప్రవేశాలు కల్పించాలని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది.నూతన విద్యావిధానంలో భాగంగా పిల్లలకు 1వ తరగతి అడ్మిషన్‌పై కేంద్రం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు ఈ అంశంపై లేఖలు రాసింది.వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఆరేళ్ల నిండితేనే చిన్నారులకు ఒకటవ తరగతిలో అడ్మిషన్ ఇవ్వాలని సూచించింది. వచ్చే విద్యా సంవత్సరం 2024-25 నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని పేర్కొంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ) 2020, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 కింద ఒకటవ తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్ల వయసు తప్పనిసరి చేస్తూ కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. 3 ఏళ్ల ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, తర్వాత 2 ఏళ్ల ప్రాథమిక విద్యలో తొలిదశ అయిన 1,2వ తరగతులు ఉంటాయి. ప్రీ స్కూల్ నుంచి 2వ తరగతి వరకు పిల్లలకు ఎలాంటి అవాంతరాలు లేని అభ్యాస పద్ధతిని ప్రోత్సహించాలనేదే ఈ విధానం ముఖ్య ఉద్దేశమని కేంద్రం తన లేఖలో పేర్కొంది.

పాలసీలో 'పాఠశాల విద్య..ఆచరణలో అంగన్వాడీ

3 -8 సంవత్సరాల ఎదిగే లేత వయస్సు ఎంతో విలువైందని, 85శాతం మెదడు వికసించేది ఆ వయస్సులోనేనని, ఆ దశలో పిల్లల శారీరక,భావోద్వేగ అభివృద్ధికి ఇచ్చే తర్ఫీదు భవిష్యత్‌విద్యాభివృద్ధికి, జీవిత సాఫల్యానికి తోడ్పడుతుందని విధానపరంగా అంగీకరించడం జరిగింది. కానీ దాన్ని అమలు చేసే విషయంలోనే తేడా ఉంది.3-18 ఏండ్లలోపు పిల్లలకు పాఠశాల విద్యను విస్తరించినట్లుగా నూతన విద్యా విధానం(NEP) చట్టంలో ప్రకటించి,ఆచరణలో మాత్రం 3-6 ఏండ్ల వయస్సున్న బాలలను అంగన్వాడి కేంద్రాల్లోనే ఉంచాలని చెప్పింది.అలాంటప్పుడు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రెనింగ్ పొందిన వారిని ప్రత్యేకంగా ఉపాధ్యాయులు నియమించకుండా అంగన్వాడీ కేంద్రాలలోనే శిశువిద్య చెప్పడం సరైనది కాదు.దాని వలన బడుగు,బలహీన వర్గాల బాలలకు పౌష్టికాహారం పేరుతో అంగన్వాడీ కేంద్రాలలో ఎప్పటిలాగే ఇంత బువ్వ దక్కుతుంది తప్ప,శిశువిద్య అందే అవకాశం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో శిశు/నర్సరీ/ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి
టీఎస్‌యూటీఎఫ్‌మండల అధ్యక్షులు-టి.నర్సింహామూర్తి

నూతన విద్యా విధానం ప్రకారం 3 నుంచి 6 ఏండ్ల మధ్య పిల్లలను ప్రాథమిక దశలోని మొదటి రెండు సంవత్సరాలను మూడేండ్ల నర్సరీతో కలుపుతున్నారు.దీనివలన ఇప్పుడు నర్సరీ స్థాయి కూడా తప్పనిసరి చదువులో భాగం అవుతుంది.ప్రయివేట్ రంగంలో ఇప్పటికే ఈ పద్ధతి అమల్లో ఉంది.అభ్యసన సామర్థ్యాలలో బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల వెనుకబాటుతనం శిశువిద్య లేకపోవడం ముఖ్య కారణం.ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా నియమించి నర్సరీ తరగతులు ప్రారంభించాలి. తద్వారా నర్సరీ తరగతుల కొరకు మూడేండ్లకే ప్రయివేట్ పాఠశాలలోకి విద్యార్థులను పంపుతున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపే అవకాశం ఉంటుంది. దాని వలన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుంది.

రికవరీ పేరిట ఓవరాక్షన్

- మితిమీరుతున్న ఫైనాన్స్ ఏజెంట్ల ఆగడాలు
- నిబంధనలకు విరుద్ధంగా వాహనాల సీజ్
- మార్చిలో మరింత కఠినం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కుటుంబ అవసరాలకో.. వ్యాపార వినియోగానికో అనేక మంది ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. ఎక్కువ మంది పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు ఒకేసారి మొత్తం నగదు చెల్లించే స్థోమత లేక ఫైనాన్స్‌లో కొనుగోలు చేస్తుంటారు.వాహనం కొనే ముందు పోటీ పడి మరీ కస్టమర్ల వద్దకు ఆయా ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు వస్తుంటారు. తియ్యని మాటలు చెప్పి.. వాహనం చేతికిచ్చాక కిస్తీల విషయంలో చుక్కలు చూపిస్తారు.అయితే ఎక్కువగా ఫైనాన్స్‌పై అవగాహన లేని వారే ఉండడంతో ఫైనాన్స్ కంపెనీల రికవరీ ఏజెంట్లు నల్లగొండ జిల్లాలలో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు.పరిస్థితులు బాగా లేక కిస్తీ ఆగిపోతే వినియోగదారులకు నరకం చూపిస్తున్నారు. నిబంధనల ప్రకారం మూడు లేదా అంతకు మించి కిస్తీలు పెండింగ్‌లో ఉంటే వాహనాలను సీజ్ చేస్తా రు. వాహనాన్ని సీజ్ చేసే ముందు తప్పకుండా నోటీస్ ఇవ్వాలి. కానీ ఇవేమీ పాటించడంలేదు.మరోవైపు కంపెనీ ప్రతినిధులు కాకుండా సంబంధం లేని వ్యక్తులు కూడా ఇందులో తలదూర్చుతున్నారు. సమాచారం లేకుండా వాహనాలను సీజ్ చేస్తున్నారు.

అవగాహన లేని ఏజెంట్లు...

కొన్ని ఫైనాన్స్ కంపెనీలు అవగాహన లేని వ్యక్తులను ఏజెంట్లుగా చేర్చుకోవడం వల్ల కూడా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.వాహనాన్ని సీజ్ చేస్తే కంపెనీలు ప్రోత్సాహకంగా కొంత కమీషన్ ఇస్తాయి.అంతేగాకుండా ఈఎంఐల కలెక్షన్‌ను బట్టి ఇన్సెంటివ్‌లు ఇస్తుంటాయి. వీటి కోసం నిజాయితీగా పనిచే స్తే మంచిదే. కానీ ఇన్సెంటివ్‌లు, కమీషన్ల ఆశతో కొందరు నిబంధనలను మరిచిపోతున్నారు. ఇంకొందరు ప్రత్యేకంగా ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని రివకరీ పనులు చేయిస్తున్నారు. మూడు కిస్తీలు దాటకముందే అత్యుత్సాహంతో నిబంధనలకు విరుద్ధంగా సీజింగ్‌కు పాల్పడుతున్నారు.

మార్చిలో మరింత కఠినం...

మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుం డడంతో ఫైనాన్స్ ఏజెంట్లు మరింత రెచ్చిపోతుంటారు.ఎక్కువ మొత్తంలో కలెక్షన్లు చేయాలనే ఉద్దేశ్యంతో నిబంధనలు పాతరేస్తారని పలువురు ఫైనాన్స్ విభాగంలో పనిచేసే ఉద్యోగులే చెబుతున్నారు.ఒక్క నెల ఈఎంఐ పెండింగ్‌లో ఉన్నప్పటికీ వాహనాలను అన్యాయంగా సీజ్ చేస్తారని, రికవరీ ఏజెంట్ల పైఅధికారులు ఈ మేరకు ఒత్తిడి తీసుకొస్తారని తెలిసింది. ఏదిఏమైనా బతుకుదెరువు కోసం, కుటుంబ అవసరాల కోసం ఫైనాన్స్‌లో బండ్లు తీసుకున్నందుకు తాము రికవరీ ఏజెంట్లతో తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు బాధితులు వాపోతున్నారు.ఇలాంటి సంఘటనలపై సదరు ఫైనాన్స్ కంపెనీలు చర్యలు తీసుకుని, నిబంధనలు పాటించేలా చూడాలని కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com

సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆర్టిసి కార్మికులు యాదగిరిగుట్ట డిపో దగ్గర యూనియన్ల కు అతీతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ టీ ఎస్ ఆర్టీసీ ని, ప్రభుత్వం లో విలీనం చేసి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పెండింగ్ లో ఉన్న రెండు పీఆర్సీల డబ్బులు వెంటనే చెల్లించి,ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన బంద్ కాలం నాటి బకాయిలు అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల సమస్యలను తెలియజేయుట కొరకే ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల పక్షపాతిగా, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో ఆర్టీసీ కార్మికులు మురళి, కృష్ణయ్య, కుమార్, రమేష్ ,యాదగిరి, నగేష్, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ భర్త మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం శర్బనపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాగల్ల అనసూర్య భర్త, టిఆర్ఎస్ ఫౌండర్ కాసగల్ల యాదగిరి అనారోగ్యం కారణంగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, మాజీ శాసనసభ్యులు మోత్కుపల్లి నరసింహులు, డాక్టర్ కుడుదుల నగేష్, బూడిద బిక్షమయ్య గొంగిడి సునీత , టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులలు పుట్ట మల్లేష్, సిపిఐ(ఎ) నాయకులు సుదగాని సత్యరాజయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్, గ్యాదపాక నాగరాజు, సిరిగిరి విద్యాసాగర్, దాసి సంతోష్, ఆర్టిఏ మెంబర్ పంతం కృష్ణ, ఏసిఎస్ డైరెక్టర్ బీసా కృష్ణంరాజు పత్తి వెంకటేష్ వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి



- అందుకోసం 3924 మంది ఉద్యోగుల నియామకం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఐదేండ్లలోపు పిల్లలు పోలియో వ్యాధి భారిన పడకుండా ప్రతిఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన జిల్లాకేంద్రంలోని మాన్యంచెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందన్నారు. అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించామన్నారు. పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమాలలో కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్‌చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జమీర్, జీజీహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ నిత్యానంద, ఎంసీహెచ్‌పీఓ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడుచక్రాల స్కూటీల పథకానికి రాజకీయ గ్రహణం..!

- జిల్లాకు 15 స్కూటీల జారీ
- లబ్ధిదారుల ఎంపిక పూర్తి..సిద్ధంగా ఉన్న బైకులు
- గతంలో ఎన్నికల కోడ్ కారణంగా
- మంత్రి ద్వారా ఇవ్వడానికి నెల రోజులుగా ఆగిన పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో దివ్యాంగుల మూడుచక్రాల స్కూటీల పథకానికి రాజకీయ గ్రహణం పట్టింది. వీటి పంపిణీకి అంతా సిద్ధంగా ఉన్నా జిల్లాలో మంత్రిలు కరుణ చూపించకపోవడంతో నెలల తరబడి కలెక్టరేట్‌లో మూలుగుతున్నాయి .ఒకపక్క లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నా.పంపిణీ చేయడానికి స్కూటీలు రెడీగా ఉన్నా అధికారులు సైతం అమ్మో మంత్రులకు చెప్పకుండా మేమివ్వం అంటూ మొండికేస్తున్నారు. జిల్లాలో మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేసే వరకు ఖాళీగానే ఉంచుతామంటూ నెలల తరబడి మొండికేసుకుని కూర్చున్నారు. అధికారుల తీరుతో వికలాంగలబ్దిదారులు లబోదిబోమంటున్నారు.

జిల్లాలో 15 స్కూటీలు మంజూరు

జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు 15 స్కూటీలు మంజూరయ్యాయి. స్కూటీ టీవీఎస్ కంపెనీకి చెందిన ఈ ఒక్కో బైక్ విలువ రూ.95వేలు కాగా దీన్ని ఉచితంగానే లబ్దిదారులకు ఇవ్వాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది జూన్‌లో దరఖాస్తులు ఆహ్వానించగా జిల్లావ్యాప్తంగా 140 మంది వికలాంగులు దరఖాస్తు చేసుకున్నారు.అందిన దరఖాస్తులను జిల్లా కమిటి పరిశీలించి జిల్లాకు మంజూరైన 15 స్కూటీలకు లబ్దిదారులను ఎంపిక చేశారు.అయితే స్కూటీల పంపిణికి సిద్ధం చేయగా ఈ లోగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో స్కూటీల పంపిణి నిలిచిపోయింది. ఆ తర్వాత జనవరిలో కలెక్టరేట్‌కు మొత్తం 15 స్కూటీలను తరలించి పంపిణీకి సిద్ధం చేశారు.కానీ మంత్రులు సమయం ఇవ్వకపోవడంతో పంపిని జరుగడం లేదని సమాచారం

పంపిణీకి కుదరని ముహూర్తం...

జనవరిలోస్కూటీలు ఇస్తామని చెప్పిన జిల్లా అధికారులు ఇప్పుడు ఫిబ్రవరి పూర్తి కావస్తున్నా ఇంకా పంపిణీ చేయకుండా కాలక్షేపం చేస్తున్నారు. స్కూటీలను తీసుకువచ్చి కలెక్టరేట్‌లో పెట్టారు. నెల రోజులు కావస్తున్నది. అవన్నీ పాడైపోయే పరిస్థితి వచ్చినా ఖాతరు చేయడం లేదు. ఇదే టని అధికారులను అడిగితే మంత్రుల ద్వారా లబ్దిదారులకు స్కూటీలు పంపిణీ చేయాల్సి ఉందని, వాళ్లనుంచి అపాయింట్‌మెంట్ వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని తీరిగ్గా చెబుతున్నారు.



పేద ప్రజలకు ఇచ్చిన హామీలు 90 రోజుల్లోనే అమలు

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి,రూ.500 ఎల్‌పీజీ సిలిండర్ పథకాలు అమలు
- ఈనెల 11 నుండి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదివారం అయన జిల్లా కేంద్రంలోని మాన్యంచెల్క, హైదర్‌ఖాన్‌గూడ, రహమత్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడారు. వి. కోటమ్మ, షబానా, జహంగీర్ తదితర లబ్దిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ గతంలో ఎంత విద్యుత్ బిల్లు వచ్చేదని? ఈసారి ఎంత వచ్చిందని ? అడుగగా గతంలో రూ. 738, రూ.1000 రూ.268 ఇలా బిల్లులు వచ్చేవని, ఇప్పుడు జీరో బిల్లు వచ్చిందని వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద నల్గొండ జిల్లాలో లక్షా 82 వేల మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు.200 రూపాయల లోపు విద్యుత్ బిల్లులు వచ్చే అర్హులైన,గృహ జ్యోతికి దరఖాస్తు చేసుకున్న వారందరూ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది అన్నారు. 10 రోజుల తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని, ముఖ్యంగా సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇస్తామని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని చూపించి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో మామిళ్ళ గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 3 నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని, 500 రూపాయలకు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని వెల్లడించారు.వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ రవి, ట్రాన్స్ కో ఎస్ఈ చంద్రమోహన్, డీఈ వెంకటేశ్వర్లు, ఏడీ సత్యనారాయణ, ఏఈ రమ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలి

నార్కట్‌పల్లి: ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలని తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో ఆదివారం అయన రేషన్ షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తరుణ్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పారుపల్లి నాగరాజు,నార్కట్‌పల్లి మండలాధ్యక్షులు తేరుటుపల్లి ఉపేందర్, శిగ భిక్షమయ్య, చింత సైదులు, ఒంగాల రామదాసు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేఎల్ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఈ ప్రతిభా పరీక్ష దోహద పడిందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండాలని పరీక్షలైపోయేంతవరకు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె ఎల్ ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ కిరణ్, నరేందర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి కోటి, రమేష్, రమావత్ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ కుర్ర సైదా నాయక్, సుమన్, అఖిల్, ప్రసన్న, నాగపుష్ప, రవి నాయక్, వీరన్న సంపత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- దామరచర్ల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్ నాయక్

నవతెలంగాణ మిర్యాలగూడ



ఎండిపోయిన పంట పొలాలను అధికారులు పరిశీలించి వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని దామరచర్ల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. దామరచర్ల మండలంలోని నరసాపురం, శాంతినగర్, తిమ్మాపురం, కల్లేపల్లి గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ బృందం ఆదివారం ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు వరి, మిర్చి, పండ్ల తోటలో చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగాయన్నారు. ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో, మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఉన్నాయని నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు.. ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎర్ర నాయక్, కోటిరెడ్డి, బాలు, విజయ్, రైతులు కామ్లా, పాండు, పర్స్య, బాలు, నాగ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, ఉన్నతలక్ష్యం కోసం కృషి చేయాలని రూరల్ ఎస్సై బాలునాయక్ అన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట మండలపరిధిలోని ఇమాంపేట గురుకుల పాఠశాలలో జిల్లా షీ టీమ్స్ పోలీసు, కళాబృందం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.మహిళలువిద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగంలాంటి అంశాలపై అవగాహన కల్పించారు.సూర్యాపేట షీ టీం ఎస్సై ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ గారి అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామన్నారు.విద్యార్థులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారంఇవ్వాలన్నారు.పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి ,షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపి, గురులింగం,చారి, కృష్ణ పాల్గొన్నారు.

ధరణిలో పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మద్దిరాల



మండలవ్యాప్తంగా ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పోలోజు సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్లతరబడిగా సాగులో ఉన్న కొంతమంది రైతులకు భూమి పట్టా లేకపోవడంతో ధరణి ద్వారా ఆన్లైన్ అప్లై చేసి పట్టాల కోసం ఎదురుచూస్తున్న నేటికీ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాలలోని పెండింగ్ భూసమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని కోరారు. ధరణిలో సర్వే నెంబరు మిస్సింగ్, హెల్డ్ లో పెట్టడంతో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు లింక్ పెట్టడంతో చాలామంది రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా వారానికి ఒకసారి నీళ్లు వస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బోర్లు,బావులు లేక కాలువ నీటి మీదనే ఆధారపడి వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్, రంగయ్య, చీదిరాళ నారాయణ,వుల్లోజు రామ్మూర్తి,ఉబ్బని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-సూర్యాపేట

డ్రీమ్‌వర్క్స్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ రమేష్ జాతీయస్థాయిలో నిర్వహించిన వన్‌దేఆర్ట్ ఫెస్ట్‌పోటీలలో బాల్‌భవన్ స్టూడెంట్స్ గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా ఆదివారం స్థానిక బాల్‌భవన్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమస్థానంలో గోల్డ్‌మెడల్ సాధించిన అభిషేక్‌వర్మ, ద్వితీయస్థానంలో సిల్వర్‌మెడల్ సాధించిన సభాఖానం, శగుప్తఅఫ్రీన్‌లతో పాటు సర్టిఫికెట్లు సాధించిన అక్షర,మహేష్, శశాంక్, జషిక విజేతలకు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం స్టూడెంట్స్‌ను తీర్చిదిద్దిన బాల్‌భవన్ డ్రాయింగ్ మాస్టారు దాసరి ఎల్లయ్య ను హాజరైన కళాకారులు బుర్రి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అభినందిస్తూ సత్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య దశ నుండే బాధ్యతగా కళల్ని నేర్చుకుని భారతీయ సంస్కృతీసంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బాల్‌భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ పలు అవకాశాలని స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రాయింగ్ మాస్టారుకు,స్టూడెంట్స్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణసింగ్, అనిల్,సాయి, వీరునాయుడు,స్టూడెంట్స్,పేరెంట్స్ పాల్గొన్నారు.



కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలి

నవతెలంగాణ -చింతపల్లి

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎంఈఓ గురువారావు, నవోదయ పాఠశాల కరస్పాండెంట్ అనంతల జంగయ్య గౌడ్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేట్ లోని నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 29వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ గురువారం వచ్చి మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే పాఠ్యాంశాన్ని ఇష్టపడి చదవాలని సాధించవచ్చునని వారన్నారు. విద్యార్థిని విద్యార్థులు భారతీయ సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులు ఆటపాటలతో ఎంతో కనువిందు చేశారు . సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాయామనంలో ఒక భాగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, ట్రస్మా నల్గొండ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు,చేన్నయ్య గౌడ్,జివి రావు, అంజన్ గౌడ్, జాంగిర్,శ్రీనివాస్,శేఖర్, మల్లేష్, జవహర్ నవోదయ పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది వంశీకృష్ణ పాండు, సంధ్యారాణి, నజియా,మాలతి, విజయలక్ష్మి మమత పాల్గొన్నారు.

బొలేరో ఢీకొని ఉడిపీ హోటల్ యజమాని మృతి

నవతెలంగాణ -దేవరకొండ

బొలేరో వాహనం ఢీకొని ఉడిపీ హోటల్ యాజమాని మృతి చెందిన ఘటన దేవరకొండ పట్టణంలో చోటుచేసుకుంది. దేవరకొండ సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం ఉడిపి జిల్లా సిర్రూరుకు చెందిన రాఘవేంద్ర శెట్టి(45) దేవరకొండ పట్టణంలోని ప్రధాన రహదారిలో న్యూ మంజునాథ్ ఉడిపి హొటల్ నిర్వహిస్తూ ఉన్నాడు. శనివారం రాత్రి స్కూటీ ని వాహనంపై హొటల్ వస్తుండగా ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా, డిండి ఎక్స్ రోడ్ నుండి వస్తున్న టీఎస్. 31 టి ఏ 4339 నెంబర్ గల బొల్లేరా వాహనం ఢీకొట్టడంతో రాఘవేంద్రకు తలకు తీవ్ర గాయాలయ్యాయి . స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేసి హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామమైన కర్ణాటక తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామికల్యాణవేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పీఏ పల్లి మండలం, కోదండపురం గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు వివిధ గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వేకువ తెల్లవారుజామున లేచి స్వామివారి కల్యాణ మండపం వద్దకు వచ్చి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలుమంగా, పద్మావతిల విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలను, పూలతో అలంకరించి భజన చప్పుళ్ల నడుమ అర్చకులు వేదమంత్రాలు చదువుతూ ఘనంగా స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వామివారికి ఆయా గ్రామాల భ క్తులు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. అక్కడికి హాజరైనటువంటి భక్తులకు అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, మాజీ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు, ఏవి రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ యం. వెంకటయ్య, ఉప సర్పంచ్ సత్యనారాయణ, అర్చకులు కొముందూరి శ్రీనివాసచార్యులు ,శ్రీధర్, రమణ, శ్రీకాంత్, రెడ్డయ్య, వెంకన్న, ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి

నవతెలంగాణ సూర్యాపేటకలెక్టరేట్

విద్యార్థులు తన ఉపాధ్యాయులతో నిర్వహించుకునే ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతిని మిగుల్చుతుందని గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ మారోజు భారతి విజయ్ కుమార్ అభిప్రాయ పడ్డారు.2008-09 సంవత్సరపు విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోధనతో పాటు సమాజంలో మెలకు వలను నేర్పేది ఉపాధ్యాయులని అన్నారు. పట్టుదలతో చదివిన ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. ముమ్ముందు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్,ఊటుకూరి రవీందర్, దామళ్ళ యల్లయ్య,గంట యల్లయ్య,విజయ,నిర్మల,పూర్వక విద్యార్థులు వినయ్,అశోక్, ఖాలేద్ తదితరులు పాల్గొన్నారు.

